మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

కౌంట్‌డౌన్ 11

బుధవారం WEDNESDAY 16.4.2025

కరీంనగర్ KARIMNAGAR

పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం
Pages: 14+8 Pages NIPUNA supplement

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 291 ‖ వెల (Price) రూ.6.50

బుధవారం, సూర్యోదయం: 5-59, సూర్యాస్తమయం: 6-32. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: తదియ పగలు 1-18 వరకు. నక్షత్రం: అనురాధ తెల్లవారుజామున 5-55 వరకు. వర్జ్యం: ఉదయం 7-36 నుంచి ఉదయం 9-23 వరకు. రాహుకాలం: పగలు 12-15 నుంచి పగలు 1-49 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-50 నుంచి పగలు 12-40 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-19 నుంచి రాత్రి 8-06 వరకు.

తడిసిన ధాన్యం.. రైతన్న దైన్యం!

కొనుగోలు కేంద్రంలో వడ్లు రాశి పోసుకుని ఎదురుచూస్తున్న రైతుదంపతులకు అకాలవర్షం కన్నీటి వ్యథను మిగిల్చింది. ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పుల్లయ్యబంజరకు చెందిన బొల్లం రామయ్య, చంద్రకళ ఆవేదన అంతాఇంతా కాదు. కొనుగోలు కేంద్రానికి తెచ్చి పది రోజులైనా ప్రభుత్వం వడ్లు కొనలేదని, తీరా వర్షానికి ధాన్యం తడిసిందని వారు కన్నీటి పర్యంతమయ్యారు. › 13

ఇప్పటికి రాలిన మట్టిపూలు 475

ఇద్దరు రైతుల ఆత్మహత్య

నీళ్లు లేక ఎండిన పంటలు

అప్పుల బాధతో బలవన్మరణం

భూపాలపల్లి, సిద్దిపేట జిల్లాల్లో విషాదం › 13

నీటి కోసం.. రైతు రణం!

కండ్లముందు ఎండుతున్న పంటలను కాపాడుకునేందుకు నిత్యం రైతులు రోడ్డెక్కుతూనే ఉన్నారు. మంగళవారం జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతులు పోరుబాట పట్టారు. 200 మంది రైతులు డ్యాం వద్దకు చేరుకొని ప్రధాన రహదారిపై ముళ్లకంపలు వేసి గంటసేపు బైఠాయించారు. 24 గంటల్లో పంటలకు సాగు నీరు ఇవ్వాలని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. › 13

కేంద్రం పెత్తనానికి కత్తెర!

రాష్ట్ర స్వయం ప్రతిపత్తి కోసం తమిళనాడు కమిటీ

కేంద్రంతో విభేదాల వేళ సీఎం స్టాలిన్ సంచలన నిర్ణయం

నిబంధన-100 కింద శాసనసభలో ప్రకటన

› 7

మరో మూడు రోజులు వర్షాలు

గరిష్ఠ ఉష్ణోగ్రతలు › 13

పెరగవచ్చన్న వాతావరణశాఖ

పలు జిల్లాల్లో వడగండ్ల వాన

ఆర్బీఐ నుంచి వెయ్యి కోట్ల రుణం

రేవంత్ సర్కారు రికార్డు స్థాయి రుణ సమీకరణ

ఈనెల 8న రూ.2 వేల కోట్లు

తొలి త్రైమాసికానికి రూ.14 వేల కోట్లకు ఇండెంట్ › 11

కంచ భూముల తాకట్టు లొసుగుల లోగుట్టు!

400 ఎకరాల తనఖాలో వెక్కిరిస్తున్న విధానపర లోపాలెన్నో!

ఫార్ములా రేస్‌పై గగ్గోలు, కేసులు.. మరి ఈ ఉల్లంఘనలపై చర్యలేవి?

- కంచ గచ్చిబౌలి భూముల తనఖాలో సర్కారు ఉల్లంఘనలు
- టీజీఐఐసీకి హక్కులు రాకుండానే ప్రైవేట్ సంస్థకు తాకట్టు
- షెడ్యూల్ ప్రాపర్టీలో 400 ఎకరాలుగా చూపిన అధికారులు
- తహసీల్దార్ ప్రమేయం లేకుండానే హక్కుల బదలాయింపు
- నాలా మార్పు లేకుండానే చదరపు గజాల్లో టైటిల్ డిపాజిట్
- జీవో-571తో రెవెన్యూ నుంచి టీజీఐఐసీకి భూమి మార్పు
- షరతులతో ప్రొసీడింగ్స్ జారీ చేసిన రంగారెడ్డి కలెక్టర్ శశాంక
- వాటిని ఉపసంహరించి కలెక్టర్ నారాయణరెడ్డి ప్రొసీడింగ్స్
- నిషేధిత జాబితా నుంచి ఆ 400 ఎకరాల తొలగింపు ఏదీ?
- ప్రభుత్వం-టీజీఐఐసీ-రెవెన్యూ మధ్య ఒక్కరోజే 9 ప్రొసీడింగ్స్!
- సర్కారీ ప్రక్రియలో జరిగిన ఇన్ని తప్పిదాలకు బాధ్యులెవరు?
- ఫార్ములా ఈ-రేస్‌లో విధానపర లోపమంటూ ఏడాదిగా గాయి
- మరి 'హెచ్‌సీయూ ఉల్లంఘనులపై చర్యలేవి? కేసులెక్కడ?

హైదరాబాద్‌కు, తెలంగాణకు అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిన ఫార్ములా-ఈ రేస్‌లో లేని లొసుగులేవో ఉన్నట్టు కాంగ్రెస్ నేతలు ఏడాదిగా గగ్గోలు పెడుతూనే ఉన్నారు. ఈ-రేస్‌లో అకౌంట్ నుంచి అకౌంట్‌కు నగదు బదిలీ జరిగింది. అక్రమమేమీ లేకపోయినా.. అవినీతి జరగకపోయినా హైదరాబాద్ మేలు కోసం తీసుకున్న ఓ తక్షణ నిర్ణయాన్ని తప్పుపడుతూ ఏకంగా కేసులు పెట్టింది. మరి కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల తాకట్టు వ్యవహారంలో విధాన పరలోపాలు, ప్రభుత్వ తప్పిదాలు కోకొల్లలు. లెక్కకు మించిన లొసుగులు, ఉల్లంఘనలూ ఉన్నాయి. మరి వాటికి బాధ్యులెవరు? ఈ ప్రభుత్వం ఎవరిపై కేసులు పెడ్తుంది? › 2

సీఎల్పీకి.. ఆ ముగ్గురు డుమ్మా!

రాజగోపాల్, ప్రేమ్‌సాగర్, వివేక్ గైర్హాజర్

- ముఖ్యమంత్రే వద్దన్నారా? వారే రాలేదా?
- సమావేశంలో ఇదే హాట్ టాపిక్
- మీరు మాట్లాడేదంతా రికార్డవుతుంది
- ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 15 (నమస్తే తెలంగాణ): మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో వివాదాస్పదమైన ముగ్గురు ఎమ్మెల్యేలు మంగళవారం జరిగిన సీఎల్పీ సమావేశానికి గైర్హాజరయ్యారు. ఈ ముగ్గురు మంత్రి పదవులు ఆశించడం, ఆ తరువాత ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్న నేపథ్యంలో వీరి గైర్హాజరీ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. శంషాబాద్‌లోని నోవాటెల్ హోటల్లో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, గడ్డం వివేక్, ప్రేమ్‌సాగర్‌రావు ఈ భేటీకి రాలేదని తెలిసింది. వీరిలో రాజగోపాల్‌రెడ్డి సోమవారమే విదేశాలకు వెళ్లిపోయినట్టు సమాచారం. మిగిలిన ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా రాకపోవడంతో ముఖ్యమంత్రే వారిని రావొద్దని చెప్పారా? లేక వేరే ఏదైనా కారణం ఉన్నదా? అన్న చర్చ జరుగుతున్నది. ఇటీవల మంత్రివర్గ విస్తరణపై పార్టీ ఎమ్మెల్యేలు › 11వ పేజీలో

జూనియర్ కాలేజీలకు మంగళం?

కొత్తగా ఏర్పాటయ్యే పబ్లిక్ స్కూళ్లలో కలిపేసే యోచన

సర్కారుకు సిఫారసు చేసిన తెలంగాణ విద్యా కమిషన్

ప్రతి మండలంలో 3 పాఠశాలల ఏర్పాటుకు ప్రతిపాదన

సిఫారసులను వ్యతిరేకిస్తున్న అధ్యాపక సంఘాలు

హైదరాబాద్, ఏప్రిల్ 15 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో గ్రామీణ, నిరుపేద విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ప్రభుత్వ జూనియర్ కాలేజీలు కనుమరుగు కానున్నాయా? 50 ఏండ్లకు పైబడిన కాలేజీలు కాలగర్భంలో కలువనున్నాయా? అంటే పరిస్థితి చూస్తే అవుననే అనిపిస్తున్నది. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలను ఎత్తివేయాలని 'తెలంగాణ విద్యాకమిషన్' ప్రభుత్వానికి సిఫారసు చేసింది. కొత్తగా ఏర్పాటుచేసే తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో విలీనం చేయాలని ప్రతిపాదించింది. ఈ మేరకు ఇటీవలే కమిషన్ సర్కారుకు నివేదిక సమర్పించింది. రాష్ట్రంలో ప్రతి మండలంలో మూడు పబ్లిక్ స్కూళ్లు ఏర్పాటుచేయాలని, వీటిలోనే నర్సరీ నుంచి ఇంటర్ వరకు నిర్వహించాలని సూచించింది. ఒక్కో పబ్లిక్ స్కూల్‌ను 1,500 మంది విద్యార్థులతో నిర్వహించాలన్నది. పదో తరగతి విద్యార్థులకు టీసీలు లేకుండా ఇంటర్ కాలేజీల్లో ప్రవేశాలు కల్పించాలని సిఫారసు చేసింది. ఒకే ప్రాంగణంలోని ల్యాబ్‌లు, ఆట స్థలం, డైనింగ్ హాళ్లను ఉమ్మడిగా వాడుకునేలా › 8వ పేజీలో

మామిడిపల్లి రైతులకు మద్దతు

- 'నమస్తే' కథనం సంచలనం.. రైతుసంఘాల సంఘీభావం › 2
- మాజీ మంత్రి సబితను కలిసి గోడు వెళ్లబోసుకున్న బాధితులు
- రైతుల పోరాటానికి బీఆర్ఎస్ తరఫున సహకరిస్తానని భరోసా
- రైతుల వినతిని పరిశీలించి.. కలెక్టర్‌కు నివేదిస్తానన్న తహసీల్దార్

రేప్ బాధితురాలిపై ఏమిటీ వ్యాఖ్యలు?

అలహాబాద్ హైకోర్టు జడ్జిపై సుప్రీం ఆగ్రహం › 7

ధరణికి కాపీ భూభారతి!

మారింది పేరే.. మిగితాదంతా సేమ్ టు సేమ్

- మార్గదర్శకాలు సహా అంశాలన్నీ ధరణిలోనివే..
- 33 మాడ్యూల్స్‌ను ఆరుకు తగ్గించినట్టు ప్రభుత్వం గొప్పలు
- 6 మాడ్యూల్స్‌లోనే 33 మాడ్యూల్స్‌లోని అంశాల జోడింపు
- భూభారతి విధివిధానాలు జారీచేసిన రాష్ట్ర సర్కారు › 11



Hyundai ClicktoBuy Scan here

3 YEAR Unlimited** Kilometer Warranty

Up to 7 years extended warranty^

3 YEAR Road Side Assistance(RSA)***

UP TO 5 YEAR Shield of Trust Service Packages

Hy - CNG Duo

HYUNDAI

my Hyundai app

Hyundai Promise Certified Pre Owned Car

Scan to chat with us or give a missed call at 9555295868